77115

...వ్. జయశ్రీ

## లవ్ (టా(ప్)క్

# ఎంత టక్కరి వాడమ్మా....

ఆఫీసులో అందరూ 'లంచ్' ...స్తారు. ఒక్క 'కృష్ణ' తప్ప.

ఆఫీసులో లేడీస్ స్టాఫ్ దగ్గరదగ్గర ...మంది వరకూ ఉన్నారు.

అందరూ బాక్సులు తెచ్చేవాళ్లే.

...సీరియస్‌గా వర్క్ చేస్తున్న కృష్ణని ...సి ప్రియంవద పలకరించింది.

"ఏమండీ... కృష్ణగారూ.. మీరు ...చ్ తెర్చరా?"

"లేదండీ.. ఈరోజు చాలా వర్క్ ...ంది. అయినా నాకు హోటల్ తిండి ...డదండీ" నవ్వుతూ చెప్పాడు.

కృష్ణ ఈ మధ్యనే అంటే మూడు ...లల క్రితం ఆఫీసులో జాయిన్ ...య్యాడు, చలాకీగా వుంటాడు.

"అయ్యో.. మీకు హోటల్ తిండి ...డదా? అలా అని లంచ్ చేయడం ...మానుకుంటారా?" విమల అడిగింది.

"మరి తప్పదుగదండీ... నాకు ఇంకా ...పెళ్ళి కాలేదు. పెళ్ళి అయ్యేదాక ...తప్పదు" సిన్సియర్‌గా చెప్పాడు. "ఈ ...రోజు నా బాక్సులో షేర్ తీసుకోండి." ...ప్రియంవద ఆప్యాయంగా పిల్చింది.

"అయ్యో వద్దండీ... వద్దండీ.."

"మీరలా మొహమాటం పడకండీ... ...కమాన్" ఎప్పుడూ మాట్లాడని కోమల ...కూడా పిల్చింది.. అంతమంది ...పిలుస్తుంటే బాగోదని తప్పనిసరిగా వెళ్ళి ...సిగ్గుపడుతూ తిన్నాడు కృష్ణ.

ఆ మర్నాడు కూడా విమల పిల్చింది.

"ఇలా రోజూ పిల్చి నన్ను ఇబ్బంది ...పెడుతున్నారు."

నిజంగా రోజూ పిలవాలని ఆ లేడీస్‌కి ...లేకపోయినా అతనలా రోజూ ఇబ్బంది ...పెట్టకండి అన్నప్పట్నించి వాళ్ళు రోజూ ...అతని కోసం ప్రత్యేకంగా తెస్తున్నారు. ...ఇప్పుడు, కృష్ణకి మొహమాటం పోయింది. ...సరదాగా కబుర్లు చెప్తూ... లంచ్ ...చేస్తున్నాడు రోజూ, వాళ్ళతో కల్సి.

* * *

ఒకరోజు ఆదివారం.

ఆఫీసర్ అర్జంట్ వర్క్ వుంది రమ్మని కృష్ణని, పక్కసీటు మహేష్‌ని ఇద్దర్నీ పిలిచాడు ఆఫీసుకి.

సరిగ్గా ఒంటిగంటకి కృష్ణ లేచి మహేష్‌తో.

"పదగురూ... బయటికెళ్ళి టిఫిన్ చేద్దాం" అన్నాడు.

"అదేంటి గురూ...నీకు హోటల్ తిండి పడదనీ నువ్వు బయటికి రావుగదా—" అమాయకంగా అడిగాడు మహేష్.

"అదే టెక్నిక్ – హోటల్ తిండి పడకపోవడం కాదు – కాసిని డబ్బులు ఆదా చేయడానికి ఆడవాళ్ళలో 'సింపతీ గ్రవుండ్.' చేశాను" అంటూ ఎక్స్‌ప్లెయిన్ చేశాడు కృష్ణ.

*

